

సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్, పక్కన అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, పక్కన ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్, వేదికపై మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ లింగయ్యయాదవ్, ఎమ్మెల్సీలు రవీందర్‌రావు, మధుసూదనాచారి, ఎమ్మెల్యే సైదిరెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు బాలరాజు యాదవ్, రవికుమార్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు శశిధర్‌రెడ్డి

# సరిహద్దు ప్రాంతం.. గులాబీమయం



సభకు పెద్ద ఎత్తున తరలివస్తున్న జనం



సీఎం ప్రసంగానికి చేతులెత్తి మద్దతు తెలుపుతున్న జనం





పాట పాడుతున్న మధుప్రియ



తెలంగాణ – ఆంధ్రా సరిహద్దు ప్రాంతమైన కోదాడ పట్టణంగులాబీ మయమైంది. ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ ఆశీర్వాద సభకు నియోజకవర్గం నలుమూలల నుంచి గులాబీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా తరలి వచ్చారు. దాంతో సభా ప్రాంగణం కిక్కిరి సింది. పరిసర ప్రాంతాలు గులాబీ వనాన్ని తలపించాయి. సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగానికి జనం ఈలలు, చప్పట్లతో మద్దతు పలికారు. నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన బీసీ బిడ్డ మల్లయ్య యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నప్పుడు చేతులెత్తి మద్దతు తెలిపారు. సభ గ్రాండ్ సక్సెస్ కావడంతో శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

*– సూర్యాపేట, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ)*

## ఉత్సాహం నింపిన కోదాడ ప్రజా ఆశీర్వాద సభ



సభలో బీఆర్ఎస్‌కు జై కొడుతున్న యువతులు, మహిళలు



సభకు బతుకమ్మలతో వచ్చిన మహిళలు

సభకు భారీగా హాజరైన జనం

